


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
శనివారం 26 ఏప్రిల్ 2025 పేజీలు 8

ఏఎంసీ చైర్మన్ పీఠంపై

# వీడని ఉత్కంఠ



- ఆశగా ఎదురు చూస్తున్న ఎస్సీలు
- ఎలాగైనా మేమే చైర్మన్ పీఠం దక్కించుకోవాలని ఓసీలు
- తాతయ్య మద్దతు ఏ సామాజిక వర్గానికో... ఎమ్మెల్యే సిపారసు పత్రం ఎవ్వరికో..?
- కాదంటే ఓసీలు అవునంటే ఎస్సీలు పార్టీకి దూరమయ్యే ప్రమాదం
- వెరసి స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే పదవి తర్వాత పదవి వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి. నియోజకవర్గంలో జరిగే ప్రతి ప్రభుత్వ, పార్టీ, కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తర్వాత స్థానంలో ఉండే కుర్చీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్చీ. ఈ కుర్చీకి అధిక ప్రాధాన్యత ఉండటం వలన నియోజకవర్గంలోని ద్వితీయ శ్రేణి నాయకులు ఆపీఠం కోసం పావులు కదుపుతూ అవసరమైతే ఎమ్మెల్యేలపై కూడా ఒత్తిడి తెచ్చే అవకాశాలు లేకపోలేదు. నియోజకవర్గస్థాయిలో వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవికి అంత డిమాండ్ ఉంటుంది. జగ్గయ్యపేట నియోజకవర్గ ఏఎంసీ చైర్మన్ పీఠం అధికారికంగా గానే ఎస్సీలకు కేటాయించడం జరిగిందని అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ కూడా ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మార్కెట్ కమిటీలు ఏర్పడ్డ తర్వాత ఓసీలు, బీసీలు మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా తెలుగుదేశం, కాంగ్రెస్, వైస్సార్ కాంగ్రెస్ పార్టీలలో నామినేట్ పదవిని అనుభవించే ఉన్నారు. 40 సంవత్సరాలలో మొట్టమొదటిసారిగా ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అయితే ఓసీ సామాజిక వర్గం

మిగతా 2లో

ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో..

# పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం

- ప్రతి కుటుంబంలో ఒక మహిళను పారిశ్రామికవేత్తను చేయాలన్నదే లక్ష్యం
- స్వయం సహాయక సంఘాల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- ఆలోచనకు ఆశయం తోడైతే పారిశ్రామికవేత్తగా ఎదిగేందుకు అవకాశం
- ప్రతి పారిశ్రామికవేత్తా పది మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి
- స్వర్ణాంధ్ర @ 2047, పీ-4 అమల్లో జిల్లాను అగ్రగామిగా, ఆదర్శవంతంగా నిలుపుదాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



2



ప్రభుత్వ ఫలాలు పొందాలంటే....

# తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి

ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలి
ఈ నెల 30వ తేదీతో ఈకేవైసీ గడువు ముగుస్తుంది
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం
ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2

(మొదటిపేజీ తరువాయి)

## ఏఎంసీ ఛైర్మన్ పీఠంపై వీడని ఉత్కంఠం

అద్దుపడి ఎస్సీలను కాలి క్రింద చెప్పులగా ఓటర్ లాగా, కార్యకర్తలు లాగా చూస్తున్నారే తప్ప పాలకుల్లాగా చూసే పరిస్థితి ఆ సామాజిక వర్గానికి లేనే లేదని రాజకీయ విశ్లేషకులు విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రజా ప్రతినిధి కూడా నిర్ణయాలు జాప్యం వల్ల ఈ అనిశ్చితి ఏర్పడిందని వారు ఆరోపణలు గుప్పిస్తున్నారు. అయినప్పటికీ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది తెలుగుదేశం పార్టీ అంటేనే కమ్మ పార్టీగా పరిగణించే కమ్మవారు ఎలాగైనా ఛైర్మన్ పీఠాన్ని కమ్మవారు దక్కించుకోవాలని పార్లమెంటు స్థాయిలో పావులు కదుపుతున్నట్లు సమాచారం. దీనిపై స్థానిక శాసనసభ్యులు కూడా మౌనం వహిస్తున్నారనే వినికిడి. రిజర్వేషన్ ద్వారా వచ్చిన పదవులపై అగ్రకులస్తులు ఆశ పడటంపై ఎస్సీలు అసహనం వ్యక్త పరుస్తున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా వచ్చిన పదవులు తప్ప మిగిలిన పదవులన్నీ అగ్రకులస్తులే అనుభవిస్తున్నారు అని రిజర్వేషన్ల ద్వారా వచ్చిన పదవులైనా తమకు దక్కేలా స్థానిక నాయకులతో పాటు రాష్ట్రస్థాయి నాయకులు కూడా కృషి చేయాలని ఎస్సీలు ముక్తకంఠంతో కోరుతున్నారు.ఆశవహులు చిల్లకల్లు గ్రామానికి చెందిన కారుపాటి దేవిడ్ సతీమణి, మల్లెల కొండ సతీమణి, ఇనపనుర్తి రాజు సతీమణి, ముండ్లపాటి ప్రసాదరావు సతీమణి, అమ్మన బోయిన రాణి పార్టీ మనుగడకు వారు వంతు కృషి చేసినప్పటికి జగ్గయ్యపేట తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం మాత్రం కమ్మ సామాజిక వర్గానికే మొగ్గు చూపుతున్నారనే వినికిడి జోరుగా సాగుతుంది.ఇకనైనా పాలకులు సమాలోచన చేసి ఎస్ సి సామాజిక వర్గానికి న్యాయం చేస్తే బాగుంటుంది అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.లేదంటే ఎస్సీలు పార్టీకి దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని దీనివలన స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీకి తీరని నష్టం చేకూరే ప్రమాదం ఉంది అని శాసన సభ్యులు గ్రహించాలని వారు తెలిపారు.

## పెహల్గాం తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




జి.కొండూరు మేజర్ న్యూస్ : ఇది మన దేశం మీద జరిగిన దాడి అని ముక్తకంఠంతో నినదించారు కొండపల్లి ప్రజలు.జమ్మూ కాశ్మీర్ పహల్గాం తీవ్రవాదుల దాడిని ఖండిస్తూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో కొండపల్లి ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి కొవ్వొత్తులు వెలిగించి తీవ్రవాదుల దాడిని ఖండించారు. దాడిలో మరణించిన వారికీ నివాళులర్పించారు.భారత్ మాతాకీ జై, ఉగ్రవాదం డౌన్ డౌన్ అంటూ నినదించారు. ర్యాలీలో మతాలకు కతీతంగా ప్రజలు, మహిళలు, చిన్నపిల్లలు మేము సైతం అంటూ నినదించారు. సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహనావు (గాంధీ) మాట్లాడుతూ ఇది భారత దేశం మీద జరిగిన దాడి అత్యంత బాధాకరమైన విషయం అన్నారు.దేశంలో మళ్ళీ ఇలాంటి తీవ్రవాద ఘటనలు జరగకుండా బలంగా తిరిగి కొట్టాలని కోరారు. ఇలాంటి సమయంలో ప్రజలందరూ సమన్వయం పాటించాలని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందరూ ఐక్యమత్యం తో ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బోలిశెట్టి శ్రీకాంత్, మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్,నాని, వెంకటేశ్వరరావు,వీర మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విజయరాజుకు ఉత్తమ సేవా పురస్కారం అవార్డు



పెడన,మేజర్ న్యూస్: ఆల్ ఇండియా బి. బి. జె. సేవ సంఘం మూడో వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును బేడ బుడగ జంగం పెడన ఉపాధ్యక్షుడు సిరిగిరి విజయరాజు అందించడం జరిగిందని కర్ణాటక, తెలంగాణ బయలుపాటి రామకృష్ణ కొండపల్లి దుర్గారావు తెలిపారు. ఈ మేరకు కంకిపాడులో జరిగిన ఆల్ ఇండియా బీబీజే సేవా సంఘం మూడవ వార్షికోత్సవ మహోత్సవంలో ఈ అవార్డును పెడన బేడ బుడగ జంగం ఉపాధ్యక్షుడు సిరిగిరి విజయరాజు కు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 3 సం.ల కాలంలో వ్యవధిలో 80 సేవా కార్యక్రమాలు చేసిన సుమారు 27 లక్షల వరకు సహాయం అందజేసిన సందర్భంగా ఈరోజు కంకిపాడులో ఆత్మీయ సమ్మేళనం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అధ్యక్షులు మోతె బిక్షం హాజరయ్యారన్నారు. అవార్డు అందుకున్న విజ యరాజుకు బేడ బుడగ జంగం కులస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బయలుపాటి తుకారాం తదితరులు పాల్గొన్నారు.

ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త నినాదంతో..

# పారిశ్రామిక ప్రగతి సాధిద్దాం






ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని ప్రగతి పథంలో పయనింపజేసేందుకు, పెద్దఎత్తున పెట్టుబడులను, వ్యవస్థాపకతను, ఉపాధిని, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని గొప్ప ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషిచేస్తున్నామని, ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదంతో పారిశ్రామిక ప్రగతి సాధిద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం విజయవాడ రైతు శిక్షణ కేంద్రంలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్తపై ఏర్పాటుచేసిన కార్యశాలను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. మహిళ సారథ్యంలో ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా ఓ చిన్న ఆలోచనను గొప్ప ప్రాజెక్టుగా మలిచి విజయవంతమైన వ్యాపారంగా తీర్చిదిద్దడంలో మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఏఎల్ఈఏపీ) పోషిస్తున్న కీలకపాత్రను అసోసియేషన్ ప్రతినిధులు వివరించారు. ఇప్పటికే పరిశ్రమలను విజయవంతంగా నిర్వహిస్తున్న ఎనిమిది మంది పారిశ్రామికవేత్తలు తమ కార్యకలాపాలను వివరిస్తూ భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనుకునే మహిళలను చేయిపట్టి నడిపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పునర్వవ శక్తివేల్ (పునర్వవ సస్టైనబుల్ ప్రొడక్ట్స్), సీహెచ్ జితేంద్రియ (ఆకృతి బయో గ్రీన్), కీర్తన (9 నట్స్), మాధురి (శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్), శ్రీకాంత్ (శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్), నవీన్ (ట్విల్స్), డి.విజయదుర్గ (శ్రీ సహస్ర ఇండస్ట్రీస్), పార్వతి (మన అర్బన్ బౌల్).. స్వయం సహాయక సంఘాల మహిళలకు విలువైన సూచనలు ఇచ్చారు. చేతిలో చిల్లిగవ్వ లేకున్నా పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పారిశ్రామికవేత్తలు స్పష్టం చేశారు.

**పేదరికం లేని రాష్ట్రం లక్ష్యంగా..**

కార్యశాల ఉద్దేశాన్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మీడియాకు వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సుస్థిర అభివృద్ధికి, పేదరికం లేని రాష్ట్ర ఆవిష్కరణకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్ను ఆవిష్కరించిందని.. ఈ లక్ష్యాలను చేరుకునే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో ముందుకెళ్తున్నారన్నారు. జిల్లాస్థాయిలో ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రత్యేక కార్యాచరణతో వెళ్తున్నామని, ఇందులోభాగంగా గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలను ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఒకవేదికపైకి తీసుకొచ్చేందుకు వర్క్షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఎంట్రప్రెన్యూర్గా రాణిస్తున్న వారికి, భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్నవారికి ఈ వర్క్షాప్ మంచి వేదికగా నిలిచిందన్నారు. ఒక మంచి ఆలోచనను వ్యాపార నమూనాగా తీర్చిదిద్దడం, ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంక్ లింకేజీ రుణాలను సద్వినియోగం చేసుకోవడం, సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, ఆన్లైన్ మార్కెటింగ్ వంటి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలను అందిపుచ్చుకోవడం వంటివాటిని ఈ కార్యశాలలో జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించడం జరిగిందన్నారు. ఈ ఏడాది స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 855 కోట్ల మేర జీవనోపాధి రుణాలు మంజూరు జరుగుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకునేలా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా జిల్లా అధికార యంత్రాంగం.. పారిశ్రామిక సంఘాల భాగస్వామ్యంతో చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని దాదాపు 4.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకూ అవగాహనకల్పించడం జరుగుతుందని.. ప్రతి మహిళా పారిశ్రామికవేత్తగా ఎదగాలనేదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయం లక్ష్యం**

2024-25లో ఎన్టీఆర్ జిల్లా తలసరి ఆదాయం రూ. 2.52 లక్షలుగా ఉందని.. 2047 నాటికి రూ. 55 లక్షల తలసరి ఆదాయాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ లక్ష్యాలను చేరుకోవాలంటే ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త సాకారానికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. వయసు, విద్యార్హతలతో సంబంధం లేకుండా ఆలోచన, ఆశయంతో పాటు కష్టపడే మనస్తత్వం ఉన్న వారందరికీ ప్రభుత్వం పరంగా ఆర్థిక సహాయం, అధునాతన శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.

రూ. 2 లక్షల పెట్టుబడితో కోట్లాది రూపాయల టర్నోవర్తో ముందుకెళ్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను ఆదర్శకంగా తీసుకోవాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లా స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడీడీపీ)లో సేవా రంగం వాటా 2024-25లో దాదాపు 68 శాతంగా ఉందని.. ఈ నేపథ్యంలో సేవారంగంలో పారిశ్రామిక అవకాశాలను అందిపుచ్చుకునేందుకు కృషిచేయడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారారావు, యూసీడీ పీవో పి.వెంకట నారాయణ, జిల్లా గ్రామీణ సమాఖ్య అధ్యక్షులు కల్పన, అర్బన్ సమాఖ్య అధ్యక్షులు మీనాక్షి, అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర సారథి కనకదుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు పొందాలంటే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి

**ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవాలి**

**ఈ నెల 30వ తేదీతో ఈకేవైసీ గడువు ముగుస్తుంది**

**నందిగామ నియోజకవర్గం మొత్తం మీద 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలి**

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య ఉద్దేశం**

**ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్: ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయంలో నందిగామ మండలం, పట్టణము ప్రజాదర్బార్ కార్యక్రమంలో పెద్దెత్తున ప్రజలు వినతులు అందజేశారు. తాగునీటి సమస్యలు,రెవెన్యూ, గృహ నిర్మాణాలు, కరెంటు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎక్కడికక్కడ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పని చేస్తుందని అలానే ప్రజాక్షేత్రంలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వాటిని పరిష్కరించే దిశగా ప్రజల వద్దకే కూటమి ప్రభుత్వం నేరుగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని అధికారులకు ఆదేశాలు జారీచేసి పరిష్కరించే దిశగా పనిచేయుటకొరకే ప్రతి శుక్రవారం మండల కేంద్రాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకే వచ్చి ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వివరించారు. ప్రజా దర్బార్లో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈనెల 30వ తారీకుతో ఈకేవైసీ గడువు పూర్తవుతుందని ప్రజలకు ప్రభుత్వం నుంచి ఏదైనా సంక్షేమ ఫలాలు రావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు ఈకేవైసీ పూర్తి చేసుకుని ఉండాలని, నియోజకవర్గంలో ఇంకా 15,977 మంది ఇంకా ఈకేవైసీ చేయించుకోవాలని తక్షణమే అధికారులు ప్రజలను వివేకవంతులను చేసి ఈనెల 30వ తారీకు లోగా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నేతలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులకు చేదోడు వాదోడుగా కూటమి ప్రభుత్వం





**పామర్రు ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ :** విభిన్న ప్రతిభావంతులను తమ కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవడంతోపాటు వారి ఉన్నతికి చేదోడు వాదోడుగా నిలుస్తుందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో శుక్రవారం జిల్లా వికలాంగుల సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు వివిధ రకాల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ఎందులోనూ తక్కువ కాదని అన్ని రంగాల్లోనూ పురుషులు, మహిళలు కూడా రాణిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్థానిక ఎంపీ వల్లభనేని బాలశౌరి కృషితో ఈ ఉపకారణాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ ఉపకరణాలు మంజూరైనప్పటికీ కొన్ని కారణాల వలన ఆలస్యమైందని, ఎంపీ బాలశౌరి కృషితో కేంద్ర ప్రభుత్వం సహకారంతో వీటిని అందించడం జరుగుతోందన్నారు. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధులు, మచిలీపట్నం ఎంపీ బాలశౌరి నిధులు, భారత ప్రభుత్వ సహకారంతో ఈ ఉపకారణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు ఏకాకులు కాదని, వారికి చేయూతనిస్తూ తమ మంచి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సందర్భంగా ఒక వికలాంగుడు తమ రోడ్డు దుస్థితి గురించి ఆయనకు వివరించగా 90 రోజుల్లో ఆ రోడ్డుపని పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీలలో రోడ్లను అభివృద్ధి పరుస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. దాదాపు 147 మంది విభిన్న ప్రతిభావంతులకు 33,30,400 రూపాయలు విలువ కలిగిన ఉపకరణాలను ఎమ్మెల్యే చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల శాఖ జిల్లా సహాయ సంచాలకుడు కామరాజు, కృష్ణ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, ఎండిఓ కె. జ్యోతి, పామర్రు, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీల చైర్మన్లు కొసరాజు వెంకటేశ్వరరావు, నాదెళ్ళ సుబ్రహ్మణ్యం, జమీ గొల్వేపల్లి ఎంపీటీసీ సభ్యుడు అరవింద్, పార్టీ నాయకులు ఈడే గంటయ్య, మైనేని నరేంద్ర, సుధాకర్, ఆరుమళ్ళ లలిత తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినియోగదారుడికి నష్టపరిహారం చెల్లించాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బ్యాంకు నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన మచిలీపట్నం జవారుపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్‌ను వినియోగదారుడికి లక్ష రూపాయలు నష్టపరిహారం 15 వేల రూపాయలు కోర్టు ఖర్చులు, అక్రమంగా సరెండర్ చేసిన ఎల్ఐసి పాలసీలపై తొమ్మిది శాతం వడ్డీతో సహా ఫిర్యాది పర్వతనేని మోహన్ రావు ఎలియాస్ ఎల్ఐసి మోహన్ రావుకు చెల్లించాలని కృష్ణాజిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు సిహెచ్. కిషోర్ కుమార్ సభ్యులు ఎం. పద్మరెడ్డి ఎస్.శ్రీలక్ష్మి శుక్రవారం తీర్పు చెప్పారు.మచిలీపట్నంకు చెందిన వినియోగదారుడు ఎల్.ఐ.సి. విశ్రాంత డెవలప్మెంట్ అధికారి పర్వతనేని మోహన్ రావు మచిలీపట్నం జవార్ పేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో గతంలో తన యొక్క ఎల్ఐసి పాలసీలను హామీగా పెట్టి ఓవర్ డ్రాఫ్ట్ లోను తీసుకున్నారు. సక్రమంగా పేమెంట్ చేస్తూ ఉండగా వినియోగాదారుడికి సమాచారం ఇవ్వకుండా బ్యాంకు నిబంధనలకు వ్యతిరేకంగా మోహన్ రావు చెందిన పాలసీలను బ్యాంక్ మేనేజర్ ఎల్ఐసికి సరెండర్ చేసి వినియోగదారుడిని ఆర్థిక పరంగా నష్టపరిచారు. నిబంధనల ప్రకారం అదనపు షూరిటీ ఇస్తానని చెప్పిన, బ్యాంక్ అధికారి ఎల్ఐసి పాలసీలను సరెండర్ చేసి తనకు ఆర్థికపరంగా నష్టపరిచారని పాలసీ ప్రకారం తనకున్న బీమా కవరేజ్ పోయిందని మచిలీపట్నం చెందిన న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ మాదివాడ వెంకట నరసింహారావు జొన్నలగడ్డ వెంకట నాగరాజుల ద్వారా జిల్లా వినియోగదారుల ఫోరమ్‌లో ఫిర్యాదు దాఖలు చేశారు. ఉభయ పార్టీలు వాదనలు విన్న పిదప, బ్యాంకు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి వినియోగదారు యొక్క పాలసీలను సరెండర్ చేశారని, ఈ విధమైన ప్రక్రియ బ్యాంక్ యొక్క సేవలోపాన్ని తెలియజేస్తుందని తీర్పు చెబుతూ సరెండర్ చేసిన తేదీ నుండి పాలసీలపై తొమ్మిది శాతం వడ్డీతో చెల్లించాలని అందులో వినియోగదారు చెల్లించవలసిన ఎనిమిది లక్షల రూపాయలు మినహాయించుకుని 30 రోజుల్లోపు ఫోరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అదనంగా లక్ష రూపాయలు నష్టపరిహారం 15 వేల రూపాయలు కోర్టు ఖర్చులు కూడా చెల్లించాలని వినగదారుల కమిషన్ తీర్పు చెప్పింది. ఆర్థికంగా నష్టమైన తనకు మచిలీపట్నం లో ఉన్న జిల్లా వినియోగదారుల కమిషన్ ద్వారా న్యాయం జరిగిందని వినియోగదారులను మోసగించే బ్యాంకులకు ఈ తీర్పు చెంపపెట్టువంటిదని ఎల్ఐసి మోహన్ రావు అన్నారు.



## నందిగామలో మెడికల్ షాపులపై ఈగల్ టీం దాడులు

**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు మెయిన్ రోడ్ లో ఉన్న సీతారామ మెడికల్ ఎంపోరియం మెడికల్ షాపులపై డ్రగ్స్ అధికారులు, విజిలెన్స్ అధికారులతో ఆకస్మిక సోదాలు నిర్వహించారు. దాంతో పట్టణంలో ఉన్న మెడికల్ షాపుల అసోసియేషన్ యజమానులు కొందరు ఆ సమాచారం తెలుసుకుని నందిగామ లో ఉన్న మెడికల్ షాప్ యాజమాన్యం మొత్తం కలిసి మెయిన్ రోడ్ లో ఉన్న సీతారామ మెడికల్ షాపు పై దాడులు నిర్వహిస్తున్న అధికారులు దగ్గరికి వచ్చి వెంటనే వెళ్ళిపోవాలని జారీ చేశారు.ఎప్పుడూ వందలాది మందికి వినియోగదారులతో ఎప్పుడు రద్దీగా ఉండే కీలక సీతారామ మెడికల్ షాపు లక్ష్యంగా చేసుకుని ఈ బృందం సోదాలు నిర్వహించడం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశమైంది. మెడికల్ షాపులో డ్రగ్స్ అధికారులకు ఒకానొక దశలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు రాము వాగ్వాదం చోటు చేసుకుంది. మెడికల్ షాపు యాజమాన్యానికి మద్దతుగా నిలిచిన రాము అధికారులు లంచం అడిగారని లంచం ఇస్తే ఏదైనా అమ్మ వచ్చా అని అధికారులను నిలదీశారు. లంచం అడిగినట్టు మా దగ్గర రికార్డింగ్ లు ఉన్నాయని మెడికల్ షాప్ యూనియన్ సభ్యులు ఆరోపించారు.

### అర్చక పురోహితుల పాత్రపై

## హిందూ జనసంఘ్ ఆధ్వర్యంలో సమావేశం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సనాతన ధర్మ పరిరక్షణలో అర్చక పురోహితుల పాత్ర పై మచిలీపట్నం రాబర్ట్ సన్ పేట రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం హిందూ జనసంఘ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, మన ధర్మము, ఆచార్య వ్యవహారాలు తదితర విషయాలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిందూ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు, బ్రహ్మశ్రీ విస్సావజల లక్ష్మీ నరసింహ మూర్తి మాట్లాడుతూ కులాలకు అతీతంగా హిందువులంతా బంధువుల మేనని గ్రహించి అందరం ఒకటిగా ఐక్యతతో మన హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలి అన్నారు. అర్చక పురోహితులు వారి గురుస్థానాన్ని అనుసరించి సమాజం పట్ల బాధ్యతతో ధర్మ పరిరక్షణార్థం హిందూ బంధువులందరికీ జ్ఞాన బోధ చేయాలి అన్నారు. ఒక్కమాటలో చెప్పాలి అంటే హిందూ ధర్మ పరిరక్షణ చేయడం పురోహిత, అర్చకులకు మాత్రమే సాధ్యమైనది అన్నారు. అలాగే హిందూ ధర్మ వ్యవస్థకు అర్చక పురోహితులే దిక్కు అన్నారు. మన హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి దేవాలయంలో ఉదయం, సాయంకాలం విష్ణుబిలలిత సహస్రనామములు, ముఖ్యమైన ప్రవచనకర్తల యొక్క ప్రవచనాలను దేవాలయాల ద్వారా వినిపించడం విధిగా చేయాలి అన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు మన హిందూ ధర్మం పట్ల ఉన్న ఆచార్య వ్యవహారాలను నేర్పుతూ సమాజంలో మన భావితరాలకు మంచి స్ఫూర్తిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పి. వి. ఫణి కుమార్, ఎం.సుబ్రహ్మణ్యం, రామకృష్ణ శర్మ, జొన్నలగడ్డ భాస్కర శర్మ, కాను కొలను ఫణి కిరణ్ శర్మ, యల్లావర్ఝుల వెంకట శివ ప్రసాద్ శర్మ,యల్లావర్ఝుల వీరు వేంకట సాయి కృష్ణ శర్మ, పి. హరినాధ శర్మ, ఇటికల చంద్రశేఖర శర్మ పాల్గొన్నారు.


జి.మానస కృష్ణ శ్రీ


కె.నవ్య


ఎం.స్నేహ

## పెదపారుపూడి మండలంలో 93.8 శాతం ఉత్తీర్ణత

**పెదపారుపూడి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ :** ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లలో పెదపారుపూడి మండలంలో 93.8 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రైవేటు పాఠశాల నుండి మొత్తం 194 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 182 మంది ఉత్తీర్ణులు అయ్యారు. మండలంలోని ప్రైవేట్ పాఠశాల తో పాటు దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణతను సాధించాయి. వెంట్రప్రగడ జిల్లా పరిషత్ హై స్కూల్లో 52 మందికి 45 మంది, యలమర్రు పాఠశాలలో 40 మందికి 37 మంది, వానపాముల పాఠశాలలో 30 మందికి 29 మంది, దోసపాడు హైస్కూల్లో 24 మందికి 24 మంది, పెదపారుపూడి హైస్కూల్లో 35 మందికి 34 మంది, సాక్రెడ్ హర్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 13 మందికి 13 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా వెంట్రప్రగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.మానస కృష్ణ శ్రీ 569 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలువగా, అదే పాఠశాల విద్యార్థిని కె.నవ్య 566 మార్కులతో ద్వితీయ స్థానం, యలమర్రు పాఠశాల విద్యార్థి ఎం.స్నేహ 558 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

## మోర్ల కుటుంబ సభ్యులకు రాష్ట్ర మంత్రి పరామర్శ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోర్ల ప్రసాద్ సతీమణి మల్లేశ్వరి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ పరామర్శించారు. మోర్ల ప్రసాద్, కుమారులు మోర్ల రాంబాబు, శివలను పరామర్శించి సంతాపం తెలియ చేశారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తదితర నేతలు మంత్రితోపాటు పరామర్శించిన వారిలో ఉన్నారు. గురువారం మధ్యాహ్నం బందరు ఎంపీ వల్లభనేని బాలసౌరి మోర్ల ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి మల్లేశ్వరి మృతికి సానుభూతిని తెలిపారు.

## మడక గ్రామంలో మట్టి పరీక్ష వారోత్సవాలు

### రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ



**పెడన,మేజర్ న్యూస్:** మట్టి పరీక్ష వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పార్టీలో పోషకాలు రసాయన సమతుల్యతపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహర్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పార్థసారథి రైతులకు అవగాహన కలిగేలా వివరించామన్నారు. ఈ మేరకు మండల పరిధి మడక గ్రామంలో అవగాహన సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతుల పొలాల్లో మట్టి నమూనాల సేకరణ విధానాన్ని పరిశీలించి, మట్టిలో పోష కాలు, రసాయన సమతుల్యతపై రైతులకు విలువైన సమాచారం అందించా మన్నారు. అనంతరం డి.ఎ.ఓ. మనోహర్ మాట్లాడుతూ, పెడన మండలం లోని 18 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు 1172 మట్టి నమూ నాలు సేకరించామని చెబుతూ జూన్ నాటికి పరీక్షా ఫలితాలను అందజేసి, వాటి ఆధారంగా శాస్త్రీయ సలహాలు ఇవ్వనున్నట్లు,భూసార పరీక్షల ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీ పట్నం ఏ.డి.ఇ. రమాదేవి, డి.ఆర్.సి. శ్రీనివాసరావు, టెక్నికల్ ఏఓ గీత దేవి, పెడన ఏఓ నూరున్నిసా, మడక గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# దోమల వ్యాప్తిని అరికట్టాలి







**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** మనం నివసించే పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం ఫ్రైడే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మలేరియా విభాగం,నగర పాలక సంస్థ వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త అధ్వర్యంలో నగర పట్టణ పరిధిలోని జక్కంపూడి కాలనీలో జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్రలు మలేరియా నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ తో కలిసి ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు 2030 నాటికి దేశ్ వ్యాప్త మలేరియా నిర్మూలన లక్ష్యానికి ముందుగానే జిల్లాను మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన్ చంద్ర హెచ్ఎం మాట్లాడుతూ మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు,పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమ తెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. జక్కంపూడి కాలనీలోని 10 బ్లాకుల్లో ఇంటింటా పర్యటించి నివాసితులతో కరపత్రం చదివించి వారికి అవగాహన కల్పించారు. సెప్టిక్ ట్యాంకులు మరుగుదొడ్లు పై గొట్టాలకు నైలాన్ తెరలను దగ్గర ఉండి కట్టించి వాటిని డ్రోన్ ద్వారా పర్యవేక్షించారు. బుడమేరులో పేరుకుపోయిన విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తొలగింపును స్వయంగా పర్యవేక్షించారు. జక్కంపూడి కమ్యూనిటీ హాల్ లో దోమల వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దోమల రకాలు, జీవిత చరిత్ర, వాటి నివారణకు తీసుకునే చర్యలు,దోమల నివారణకు ఉపయోగించే యంత్ర సామాగ్రి,డ్రోన్లు కటింగ్ మిషన్లు తదితర సామాగ్రి ప్రదర్శనను పరిశీలించారు. సమావేశంలో ప్రజలతో దోమల నివారణకు తీసుకునే చర్యలు, డ్రైడే ఫ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, ధృఢ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారద్రోలతాం అని ప్రతిజ్ఞ, నినాదాలు చేయించారు. దోమ "కుట్టరాదు -పుట్టరాదు" అనే నినాదంతో ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం దానిలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వడం ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు మన మందరం కంకణ బద్ధులై ఉండాలని, అధికారులు, యంత్రాగం సమర్ధవంతంగా కార్యక్రమం అమలుచేసి ప్రజల్లో మార్పు తీసుకురావడం ద్వారా ఈ వ్యాధులు నుండి రక్షణ పోందవచ్చును అని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. యం సుహాసిని, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డా.ఉషారాణి, జిల్లా మలేరియా అధికారి డా. మోతీబాబు, నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా. గోపాల్ నాయక్,,బయాలజిస్ట్ సూర్య నాయక్, వైద్యధికారులు, యం.పి.డి.ఓ.,మండల స్పెషల్ ఆఫీసర్,నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది,సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఏన్.ఏమ్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





## మేమున్నాం సేవా సంస్థ సేవలు అమోఘం

### ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో కాక చుట్టుపక్కల గ్రామాలలో కూడా మేమున్న సేవా సంస్థ చేస్తున్న సేవలు ఇటు మీడియా ద్వారా చూస్తున్నామని, శుక్రవారం బంటుమిల్లి రోడ్డు సెంటర్లో వేసవికాలం సందర్భంగా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఒక ప్రత్యేక చలివేంద్రాన్ని ఈ సంస్థ చైర్మన్ అండ్ ఫౌండర్ వీణం శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం అభినందనీయమని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత సక్రమమార్గం ఎంచుకుని, సేవా మార్గంలో పయనించడం అంటే దేశ భవిష్యత్‌కు అభివృద్ధికి సహకరించడమే అని ప్రతి నిత్యం ప్రజలలో మేమున్నాం సేవా సంస్థ యొక్క కార్యక్రమాలు విధిగా నేను కూడా చూస్తున్నాను అన్నారు. ఈ సంస్థకు ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటేష్ డాక్టర్ మిత్రుల సంస్థ యొక్క కార్యక్రమాలు మేమున్నాం వారి ఔన్నత్యంతో వారికి సహాయ సహకారాలు అందించటం శుభ పరిణామం అని అన్నారు. అనంతరం సంస్థ చైర్మన్, సభ్యులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ మన్నం గోపాలరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య, బెజవాడ నాగరాజు, పరసా జితేంద్ర, కుర్మా శివానంద రావు,సంస్థ సభ్యులు సింగరాజు ప్రకాశరావు,నల్ల సాయిబాబు,నల్ల వినాయక రావు, మెట్ల సుబ్రహ్మణ్యం, భార్గవ్, వీణం వెంకన్న బాబు, రావమ్మా,పట్టిసపు పవన్ గాయత్రి తదితరులు ఉన్నారు.

## విజయవాడ బీసీ సభను విజయవంత చేయండి



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఈనెల 27న విజయవాడలో జరగనున్న బీసీ సభను విజయవంతం చేయాలని బీసీ పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేశ్వరావు, బీసీ నాయకులు సురగాని బ్రహ్మం బీసీలకు పిలుపునిచ్చారు. బి.సి హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారం కోసం ఈ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి వెనుకబడిన తరగతుల వర్గాల వ్యక్తులు హాజరుకావాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన వర్గాల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసిన శంకర్రావు పాల్గొనున్నారు. ప్రతి ఒక్క బీసీ వ్యక్తి ఈ కార్యక్రమానికి హాజరై విజయం చేయాలని కోరారు.

## ఎంపీడీవో సీతామహాలక్ష్మి బదిలీ..ఇంచార్జి ఎంపీడీవోగా నందివాడ ఎంపీడీవో మల్లేశ్వరి



**పెదపారుపూడి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి ఎంపిడిఓ గా పనిచేస్తున్న టి. సీతామహాలక్ష్మి ఫారిన్ సర్వీస్ గా ఆంధ్ర ప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ గా బదిలీ అయ్యారు. ఈమేరకు ఆమె విధుల నుండి రిలీవ్ అయ్యారు. కాగా ఎంపిడిఓ గా విధులు సమర్ధవంతంగా నిర్వహించి ఫారిన్ సర్వీస్ పై వెళ్తున్న సీతా మహాలక్ష్మి కి మండలంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు దుశ్శాలువా, పుష్పగుచ్ఛం, చిత్రపట జ్ఞాపిక అందించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపిడిఓ వంగా శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సాగర రాణి, చైతన్య శ్రీనివాస్, నరేష్, దయామణి, నాగమణి, విజయ్, రాజేంద్ర ప్రసాద్, మహిళా పోలీస్ లు స్వప్న మాధురి, స్పందన, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఇంచార్జి ఎంపీడీవోగా నందివాడ ఎంపీడీవో మల్లేశ్వరి

ఎంపీడీవో గా పని చేస్తున్న సీతామహాలక్ష్మి బదిలీ కావడంతో ఆమె స్థానంలో నందివాడ ఎంపీడీవో గా పనిచేస్తున్న మల్లీశ్వరి కి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈమేరకు మల్లీశ్వరి పెదపారుపూడిలోని మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ మండలంలో ఆమె ఎంపీడీవోగా పనిచేసి ఉన్నారు.

## పాక్ ఉగ్రవాద అంతానికి భారతీయులంతా ఐక్యం కావాలి

### అవనిగడ్డలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మానవ హారం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పాక్ ఉగ్రవాద అంతానికి భారతీయులంతా ఐక్యం కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో ఎమ్మెల్యే నేతృత్వంలో కూటమి నాయకులు, విద్యార్థులు మానవహారం నిర్వహించారు. పెహల్గామ్ పర్యాటకులపై పాక్ ఉగ్రవాదుల మారణకాండకు నిరసనగా జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మృతుల ఆత్మశాంతిని కాంక్షిస్తూ రాజీవ్ విగ్రహం సెంటరులో జనసేన కన్నీటి నివాళి మానవ హారం నిర్వహించారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పాక్ ఉగ్రవాద ముష్కర మూకల దాడులు పునరావృతం కాకుండా భారత ప్రభుత్వం చేపట్టే చర్యలకు భారతీయులంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బొప్పన భాను, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, తోట కనకదుర్గ, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, బీజేపీ నియోజకవర్గ కో -కన్వీనర్ తుంగల వెంకటగిరి, బీజేపీ మండల అధ్యక్షులు శోభిల ఏడుకొండలు, జనసేన టౌన్ అధ్యక్షులు రాజనాల వీరబాబు, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు బండే రాఘువ, బొప్పన సుబ్రహ్మణ్యం, మత్తి సుబ్రహ్మణ్యం, మునగాల బాల కృష్ణరావు, బడే సుబ్బారావు, కోసూరు అవినాష్, మత్తి సుబ్రహ్మణ్యం, కమతం నరేష్, కమ్మిలి సాయి భార్గవ, మొగల్ మురాద్ బేగ్, యలవర్తి చిన్నా, కొట్టే విజయ్, అన్నపరెడ్డి రాందాసు, కంచర్ల ఆనంద్, చెన్ను బాబూరావు, చెన్ను గాంధీ, బడే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విభాగాల అధికారులు, విమానాశ్రయ అధికారులతో సమీక్ష





**గన్నవరం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** మే నెల 2వ తేదీన ప్రధానమంత్రి గన్నవరం విమానాశ్రయానికి విచ్చేయుచున్న సందర్భంగా అన్ని రకాల పనులు, ఏర్పాట్లు ఈనెల 28వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర కార్యక్రమ నోడల్ అధికారి, రాష్ట్ర ఆరోగ్యము కుటుంబ సంక్షేమ కమిషనర్ వీర పాండ్యన్ అధికారులను ఆదేశించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మే నెల 2వ తేదీన అమరావతిలో రాజధాని పునః నిర్మాణ పనులు ప్రారంభించేందుకు వస్తున్న దృష్ట్యా రాష్ట్ర కార్యక్రమ నోడల్ అధికారి, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలసి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో చుట్టూ కలియతిరిగి ముందస్తు భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. తొలుత వారు అంతర్జాతీయ టెర్మినల్ వద్ద విఐపి విరామశాల, ఆగమనం, నిర్గమన ప్రదేశాలు పరిశీలించారు. అనంతరం రాష్ట్ర నోడల్ అధికారి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీన ఎస్పీజీ వారు రానున్నారని వారు ఆ రోజు సాయంత్రం అధికారులందరితో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షిస్తారన్నారు. ఆలోగా జిల్లా కలెక్టర్ ఎవరికి అప్పగించిన పనులు, ఏర్పాట్లు అని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. విమానం దిగాక ప్రధానమంత్రి పర్యటించే మార్గంలో ఎలాంటి రాకపోకలు కానీ నిర్మాణాలు గానీ లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి కొంత సమయం విమానాశ్రయంలో గడిపే అవకాశం ఉన్నందున అందరూ కూడా అప్రమత్తంగా ఉండి కావలసిన ఏర్పాట్లు అన్ని జాగ్రత్తగా చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ నోడల్ అధికారికి వివరిస్తూ ప్రధానమంత్రికి అత్యవసర వైద్యం అందించేందుకు అంబులెన్స్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సిద్ధార్థ కళాశాలలో ఆసుపత్రికి కావలసిన ఏర్పాట్లు చేయాలని, 10 ఫైర్ టెండర్లు అందుబాటులో ఉంచుకోవాలని, సురక్షిత ఆహారం జాగ్రత్తగా పరీక్షించుటకు బృందాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. ప్రజలను తరలించేందు కోసం కావలసినన్ని బస్సులను సిద్ధం చేయాలని ఆర్టీసీ అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. రానున్న ప్రముఖులను తీసుకుని వెళ్లేందుకు అవసరమైన వాహనాలను సమకూర్చాలని డిటిసికి సూచించామన్నారు. అల్పాహారము, కావలసినంత ఇంధనము, గ్రీన్ రూములు, అంతర్జాల సౌకర్యం, పిఎంఓ సెటప్ తదితర ఏర్పాట్లు గతంలో మాదిరిగా అన్ని జాగ్రత్తగా చేస్తున్నామనీ రాష్ట్ర నోడల్ అధికారికి వివరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విమానాశ్రయంలోనూ ప్రధానమంత్రి పర్యటించే మార్గంలో అంతట కట్టుదిట్టమైన భద్రత ప్రణాళికను రూపొందించామన్నారు. కాన్వాయ్ వాహనాలు సజావుగా వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. వచ్చే హెలికాప్టర్లకు ఇంధనం నింపే ఏర్పాట్లు చేశామన్నారు. ప్రముఖుల భద్రత కోసం 8 మంది డిఎస్పీలను, ఇద్దరు అడిషనల్ ఎస్పి తో పాటు తాను బందోబస్తు ఏర్పాటు పర్యవేక్షిస్తామన్నారు. బందోబస్తు లో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ బలగాలు ఉంటాయన్నారు.

గన్నవరం విమానాశ్రయం నుండి విజయవాడకు మీదుగా అమరావతికి వెళ్లేందుకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. బయట ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను ప్రధాన రహదారి లోకి కాకుండా వేరే మార్గాల్లో దారి మళ్ళిస్తున్నామన్నారు. వాహనాల పార్కింగ్ కోసం అని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో విమానాశ్రయం డైరెక్టర్ ఎం ఎల్ కె రెడ్డి, గుడివాడ మచిలీపట్నం ఉయ్యూరు ఆర్డిఓలు బాల సుబ్రమణ్యం స్వాతి, హేలా షారోన్, డ్వామా, డి ఆర్ డి ఏ పి డి లు శివ ప్రసాద్, హరిహర నాథ్, డిపిఓ అరుణ, జిల్లా అగ్గిమాపక అధికారి ఏసు రత్నం, ఆర్టీవో శ్రీనివాస్, డీఎఫ్ఓ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ నటరాజు, ఆర్ అండ్ బి ఇంజనీర్ లోకేష్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ట, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, గన్నవరం డిఎస్పి శ్రీనివాస రావు, గన్నవరం ఉయ్యూరు తహసిల్దార్లు శివయ్య, సురేష్ కుమార్ ఆక్టోపస్ కమాండోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కలంకారీ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం అమలుపై సమీక్ష



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కలెక్టర్ డీకే బాలాజీ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల క్లస్టర్ డెవలప్మెంట్ సభ్యులు రాజస్థాన్ రాష్ట్రంలో జైపూర్, బగ్రూ తదితర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న పనితీరును సాంకేతిక నిపుణులు అశ్వినీ,ఖుష్ కుమార్ లు కలెక్టర్ కి ప్రజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ నేపథ్యంలో కలంకారి పరిశ్రమలో యాంత్రికరణ అమలు చేయడం విషయంలో సాధ్యసాధ్యాలను పరిశీలించవలసిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే క్లస్టర్ అమలు కోసం కావాల్సిన భవనాలు,స్థలాలు కేటాయింపుల అనుమతులను త్వరగా పూర్తి చెయ్యాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పరిశ్రమల అధికారి వెంకట్రావు, క్లస్టర్ డెవలప్మెంట్ అధ్యక్షుడు బళ్ల ప్రసాదు, కార్యదర్శి జంపాన శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రైడే డ్రై డే





**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఫ్రై డే డ్రై డే కార్యక్రమములో భాగంగా మునిసిపల్ కమిషనర్ ఈ వి రమణ బాబు ఆధ్వర్యంలో 1వ వార్డు అనాసాగారము ఆర్.సి.యం. చర్చ్ బజార్, 9వార్డు ముక్కపాటి కాలని కమ్యూనిటి హాల్ దగ్గర ఫ్రై డే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు ముందుగా అవగాహన కల్పించాలని తెలియజేశారు. మురుగు గుంతలు, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యం.యల్ ఆయిల్, ఆయిల్ బాల్స్ వేయించి ప్రారంభ దశలోనే దోమల లార్వా ను నిర్మూలించేలే చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల నిర్మూలనకు జరుగుచున్న డే ఫాగింగ్, దోమల మందు పిచికారిని పరిశీలించారు. అంతేకాకుండా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి హెల్త్ సెక్రెటరిలు, మెడికల్ సిబ్బంది, ఆషా వర్కర్ల ద్వారా తెలియజేశారు. అనంతరం ఫ్రై డే డ్రై డే కార్యక్రమములో భాగంగా కరపత్రాలు పంపిణి చేసి అవగాహనా కల్పించారు. ఇంటి పరిసరాలలో నిల్వ వున్నాబాటిల్స్, గిన్నెలను,ఇంటి పరిసరాలలో అపరిశుభ్రముగా ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ లను గుర్తించి హెల్త్ సెక్రటరీలు,సచివాలయ సిబ్బందితో వాటిని తొలగింప చేయించారు. వైరల్ ఫీవర్లు, మలేరియా, డెంగ్యు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, సత్యవతి, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాధం, సచివాలయ సిబ్బంది, ఆషా వర్కర్లు, స్థానిక నాయకులూ పాల్గొన్నారు.



## పది ఫలితాలలో మండలం ఫస్ట్ సెయింట్ జాన్స్

**బంటుమిల్లి మేజర్ న్యూస్:** ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాలలో మండల స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం మోడల్ హై స్కూల్ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను సాధించిన విద్యార్థులు డాగురి రామ్ చరణ్, బీమనాతి శ్రీవల్లి, షేక్ సఫియా రోషన్, బుద్ధన వెంకటలక్ష్మి తేజస్విని, డాగురీ జాహ్నవి లను శుక్రవారం మచిలీపట్నం డివిజన్ డివైఈవో శేఖర్ సింగ్ ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ ప్రధానోపాధ్యాయురాలు సాబు ఝాన్సీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు విద్య బోధించిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

## కొండూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:** మండలంలోని కొండూరు గ్రామంలో టిడిపి ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు సహకారంతో నందిగామ సాగర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ బోడేపూడి పవన్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ సంబంధించి స్లాట్ బుకింగ్ పై అవగాహన



**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్:** సబ్ రిజిస్టార్ రియాల్టర్స్‌కి దస్తావేజు లేఖరులకి సొసైటీ సెక్రటరీలకు సబ్ రిజిస్టర్‌కే దుర్గారాణి అవగా హన కల్పించారు. స్లాట్ బుకింగ్ మూడు విధాలుగా బుక్ చేసుకోవచ్చని మొదటిది పబ్లిక్ డేటా ఎంట్రీ విధానం ద్వారా రెండవది ఐజిఆర్ఎస్ సైట్ లోని స్లాట్ బుకింగ్ సర్వీస్ ద్వారా మూడవది సబ్ రిజిస్టర్ ఆఫీసులోని సబ్ రిజిస్టర్ సమకూర్చిన క్యు ఆర్ కోడ్ స్కానింగ్ చేయడం ద్వారా చేసుకోవచ్చని సూచించారు స్లాట్ బుక్ చేసే సమయానికి ఇరు పార్టీలు సాక్షులు అందుబాటులో ఉంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పది నిమి షాల్లో పూర్తవుతుంది అని తెలిపారు. ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు సమయం ఆదా అవుతుంది అని రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపా రు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవు తుందని తెలిపారు ఈ విధానం శనివారంఅమలులోకి రానుందని సద్విని యోగం చేసుకోగలరని నందిగామ సబ్ రిజిస్టర్ కే దుర్గారాణి కోరారు.

## జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ను, కలిసిన గుడివాడ మున్సిపల్ కమిషనర్





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టరేట్ లోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మని మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ నూతన మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్ , కాకినాడ కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వచ్చిన మనోహర్



## రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు మండలి వెంకట్రామ్ పరామర్శ

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డకు చెందిన ఇద్దరు యువకులు మోపిదేవి వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మృతుల బంధువులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. యాస బాల భాస్కర్, బంతుల సుధాకర్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, నాయకులు కొట్టే విజయ్, కొండవీటి పాండురంగారావు, కంచర్ల ఆనంద్, షేక్ బాబావలీ తదితరులు ఉన్నారు.

## పలువురు ప్రముఖులకు ఎమ్మెల్యే పరామర్శ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం అవనిగడ్డలో పలువురు ప్రముఖులను పరామర్శించారు. ప్రముఖ స్వచ్ఛంద సేవకులు శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఇటీవల పక్షవాతానికి గురై చికిత్స పొంది శుక్రవారం ఇంటికి చేరుకోగా ఆయనను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అవనిగడ్డలో వైసీపీ నియోజకవర్గ నాయకులు కడవకొల్లు నరసింహారావు బావమరిది గోళ్ళ నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించారు. నాగేశ్వరరావు మృతి పట్ల తన సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అవనిగడ్డ మూడవ వార్డులో గ్రామ ప్రముఖులు రెడ్రౌతు మల్లేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నట్టు తెలుసుకొని ఆయనను పరామర్శించారు. సీనియర్ జర్నలిస్టు దీవి సారంగపాణి అయ్యంగార్‌ని పరామర్శించారు.

## గౌరవ వేతనం పెంపు పట్ల నాయీ బ్రాహ్మణుల హర్షం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తమ గౌరవ వేతనం పెంచటం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో పని చేసే నాయీ బ్రాహ్మణులు శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును కలిసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్‌కు ఘన సన్మానం చేశారు. రూ.ఇరవై వేలు ఉన్న తమ గౌరవ వేతనాన్ని రూ.25 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో నారేపాలెం శ్రీనివాసరావు, మోపిదేవి బాలభాస్కరరావు, ముక్కొల్లు హనుమంతరావు, బన్నరావూరి శ్రీకాంత్, మోపిదేవి రాంబాబు, మోపిదేవి వాసు, మోపిదేవి నాంచారయ్య, మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడి కుటుంబానికి ఉప్పాల రాము పరామర్శ



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** 10వ తరగతి పరీక్షా ఫలితాలలో విఫలమై మనస్థాపానికి గురైన బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి గ్రామానికి చెందిన అనిల్ కుమార్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన విధితమే. సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్ పార్టీ పెడన నియోజకవర్గం కన్వీనర్ ఉప్పల రాము బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. జరిగిన సంఘటనపై విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

# హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలి

### కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది, సోడిశెట్టి బాలాజీ రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండాలో పెట్టి స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు కొరకు మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో తీర్మానించుటకుగాను, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య కమిటీ ప్రధాన కార్యదర్శి, పి.వి.ఫణి కుమార్ హైకోర్టులో రిట్ పిటిషన్ నెంబర్ 33303/2023 దాఖలు చేయగా హైకోర్టు వారు ది 21/4/2025 వ తేదీన మచిలీపట్నం నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండా తీర్మానంలో పెట్టమని మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్ కు, ఇతర అధికారులకు, మచిలీపట్నం నగర కార్పొరేషన్ మేయర్‌కు హైకోర్టు వారుఉత్తర్వులు ఇచ్చినందున హైకోర్టు వారి ఉత్తర్వుల కాపీని శుక్రవారం స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం కమిటీ సభ్యులు మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమీషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజును వారి ఛాంబర్ లో కలుసుకుని హైకోర్టు వారి ఉత్తర్వుల కాపీని వినతి పత్రం ద్వారా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ కమిటీ అధ్యక్ష,కార్యదర్శి, సోడిశెట్టి బాలాజీ రావు, పి.వి.ఫణి కుమార్ మీడియాతో మాట్లాడుతూ.వైసీపీ కార్పొరేటర్లు వైసిపి కార్యాలయం మీద చూపిన శ్రద్ధను, పార్టీలకు, కులమతాలకు అతీతంగా ఉపయోగపడే స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు స్వర్గీయ భోగ రాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి మచిలీపట్నం నగర కార్పొరేషన్ లో హైకోర్టు వారి ఉత్తర్వుల మేరకు కౌన్సిల్ ఎజెండాలో పెట్టి తీర్మానం చేయాలని ప్రజలందరి తరపున వెంటనేకోరుతున్నాము అన్నారు.సాక్షాత్తు వైసిపి ప్రభుత్వంలో అప్పటి ఎంపీ, ఇప్పటి కూటమి ప్రభుత్వంలో మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి సూచనలతో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థలం కేటాయించిన మచిలీపట్నం నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఎజెండాలో వైసిపి కార్పొరేటర్లు పట్టాభి సీతారామయ్య పేరుతో నిర్మించే స్మారక భవన నిర్మాణానికి ఎందుకుఅడ్డు తగులుతున్నారో ఎవరికి అర్థం కావడం లేదు అన్నారు. ఇప్పటికైనా వైసీపీ కార్పొరేటర్లు, అధికారులు ప్రజలకు ఉపయోగపడే విధంగా హైకోర్టు వారి ఉత్తర్వులను అమలుపరిచి మచిలీపట్నం నగర కార్పొరేషన్ ఎజెండాలో స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి అనుమతులు ఇప్పించి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. హైకోర్టు వారి ఉత్తర్వులను అమలు చేయకపోతే చరిత్రహీనులుగా చరిత్రలో మిగిలిపోతారన్నారు. స్వాతంత్ర సమరయోధుడు, మన మచిలీపట్నం కేంద్రంగా ఆంధ్ర బ్యాంకు ను స్థాపించి కుల మతాలకు అతీతంగా ఎంతో మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ఎంతోమందికి ఆర్థిక భరోసా కల్పించిన స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య సేవలకు గుర్తుగాస్మారక భవనం నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా కృష్ణా జిల్లా కలెక్టర్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ కమిషనర్‌లతో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిలు మాట్లాడి తదుపరి చర్యలు తీసుకోవాలని ప్రజలందరి తరపున కోరుతున్నాము అన్నారు.ఈ కార్యక్రమంలో స్వర్గీయ పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది,సోడిశెట్టి బాలాజీ రావు, ప్రధాన కార్యదర్శి,పి. వి. ఫణి కుమార్, కమిటీ సభ్యులు, పుప్పాల ప్రసాద్, మాదివాడ వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, పి ఎస్ ఎస్ ఆర్ శర్మ,సురిశెట్టి హరికృష్ణ, కొత్త గుండు రమేష్, వేమూరి పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రుల తొలి రాజధానిలో జరిగే ఉత్సవాలు విజయవంతం చేయాలి

### మే 14న శ్రీకృష్ణదేవరాయ మహోత్సవం

### మే 10-14 తేదీల్లో శ్రీకాకుళేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

### కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయ మహోత్సవం మే 14వ తేదీ ఆంధ్రుల తొలి రాజధాని శ్రీకాకుళంలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో దేవాదాయ శాఖ అధికారులతో కలిసి మహోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘంటసాల మండలం శ్రీకాకుళంలో మే నెల 10–14 తేదీల్లో శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో కళ్యాణ బ్రహ్మోత్సవాలు, 14వ తేదీ శ్రీకృష్ణదేవ రాయ మహోత్సవాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆంధ్రుల తొలి రాజధానిగా గుర్తింపు కలిగిన శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్ర జాతి పేరుతో ఆంధ్ర మహావిష్ణువు స్వయంభువై వెలసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీకృష్ణదేవరాయ ప్రభువు ఆముక్తమాల్యదా గ్రంథ రచన చేయడం ద్వారా ఈ దేవస్థాన ప్రాముఖ్యతను ద్విగుణీకృతం చేశారన్నారు. ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన దేవస్థానంలో జరిగే శ్రీకృష్ణదేవ రాయ మహోత్సవాలను ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఉత్సవాలను పురస్కరించుకొని దేవస్థానం వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, ఆలయ సూపరింటెండెంట్ అచ్యుత మధుసూధనరావు, బర్మా ప్రసాద్, తోట చెన్నకేశవ, పయ్యావుల నాగరాజు పాల్గొన్నారు.

## అమ్మవారి హుండీ ఆదాయం రూ.7,60,000లు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమ కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతున్న గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయంలోని హుండీల ఆదాయం రూ. 7,60,000 లు వచ్చినట్లు దేవాలయ అధికారులు తెలిపారు. హుండీలను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీలను లెక్కించగా 22 రోజులకుగాను అమ్మవారి వార్షిక జాతర ను పురస్కరించుకొని రూ 7,59770లు ఆదాయము వచ్చినట్లు మచిలీపట్నం దేవాలయాల తనిఖీ అధికారి శ్రీనివాస్ తెలిపారు. గత సంవత్సరం కన్నా 75 వేల రూపాయలు ఆదాయం ఈ సంవత్సరం పెరిగినట్లుగా ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది ఆసాధులు దేవస్థానం మాజీ చైర్మన్ యాసం శ్రీరాములు, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావులతో పాటు ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఉగ్ర దాడిని నిరసిస్తూ మొవ్వలో కొవ్వొత్తుల ర్యాలీ

**మొవ్వ (ఏప్రిల్ 25) మేజర్ న్యూస్ :** శ్రీ వాసవి క్లబ్, శ్రీ లక్ష్మీ గణపతి ఆర్యవైశ్య సంఘం మొవ్వ వారి సంయుక్త ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ పహల్గా పై ఉగ్ర దాడి నిరసిస్తూ మొవ్వ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రదాడిలో మరణించిన మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజే శారు. ఈ కొవ్వొత్తుల ర్యాలీలో మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి పువ్వాడ సురేష్, మొవ్వ గ్రామ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరి జగదీష్ కృష్ణ, సంయుక్త కార్యదర్శి పువ్వాడ వరలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు పల్లంపాటి వెంకట సత్యనారాయణ, సాంబశివరావు, పువ్వాడ అనూష, ఎండూరి సతీష్, నందిపాటి వసంత కుమార్, మాటూరి వెంకటేశ్వ రరావు నందిపాటి ఏడుకొండలు నందిపాటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 30న ఉయ్యూరులోని ఎజి & ఎస్‌జి సిద్ధార్థ కళాశాలలో జాబ్ మేళా

**జిల్లాలోని యువత సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజి**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.30.04.2025 బుధవారం ఉదయం 09:00 గంటలకు ఉయ్యూరు లోని "ఎ.జి & ఎస్.జి సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & సైన్స్"లో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు లిడిస్ట్రిక్ట్ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ, తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, ఎమ్ఎస్ఎన్ ల్యాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రింగిల్ ఐటి వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎమ్ఆర్ఎఫ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ముత్తూట్ మనీ లిమిటెడ్, భారత్ ఫైనాన్సియల్ ఇంక్లూజన్ లిమిటెడ్, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్, శివ్ పార్వతి ఎంటర్ప్రైజెస్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, ఏపీయస్ యస్ డీసీ సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి, పీజి పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఏప్రిల్ 30న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 96187 13243, 88851 59008, 79813 68429 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.



## మెడికల్ మాఫియా పై ఆర్థిక శాఖ అధికారులు దృష్టి పెట్టాలి : బీజేపీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య

**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** పట్టణంలో శుక్రవారం జరిగిన మందుల షాపుల వ్యవహారంలో ప్రజలకు నిజానిజాలు తెలియాల్సిన అవసరం ఉందని నందిగామ ప్రాంతంలో ఆరోగ్యశాఖ దృష్టి పెట్టకపోవడం వల్ల ఆరోగ్య వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు లాగా ప్రజల యొక్క ప్రాణాలు ఇబ్బందికర పరిణామాల్లో నడుస్తున్నాయని బిజెపి నందిగామ అసెంబ్లీ నియోజవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నందిగామ ప్రాంతంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన మందుల షాపులు క్లినికల్ లాబరేటరీలు విజయ వాడ నుంచి వచ్చే డాక్టర్లు వీళ్ళందరూ కూడా నందిగామ ప్రాంతాన్ని ఆరోగ్య హబులాగా మారుస్తున్నామని చెప్పేసి పేరు పెట్టుకుంటూ ప్రజలను విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితులు కనబడుతున్నాయి. అందులో భాగంగానే ఆరోగ్య శాఖ అధికారులు ఇష్టం వచ్చినట్లు లంచాలు అడగటం కొన్ని రోజులు పాటు ఇచ్చి వాళ్ళని చొచ్చు కొట్టి తిరిగి ఇవ్వలేని పరిస్థితుల్లో వాళ్లతో గొడవలు పడుతున్నటువంటి మెడికల్ షాపులు వాళ్ళు క్లినికల్ లాబరేటరీల వాళ్ళు ఇదంతా కూడా ఒక పెద్ద గూడుపుఠాణి లాగా ఉందని కాబట్టి తక్షణమే దీని మీద చర్యలు తీసుకోవాలని తాము ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ దృష్టిలోకి తీసుకెళ్లబోతున్నట్టుగా ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కరించేందుకే ప్రభుత్వం



**కృత్తివెన్ను ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కృత్తివెన్ను మండల టిడిపి కార్యాలయంలో ప్రజలు, నాయకుల నుండి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అర్జీలు స్వీకరించారు. పలు సమస్యల పై సంబంధిత అధికారులకు చరవాణి నుండి సమస్యను తెలియజేసి, సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశమన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముందుంటానన్నారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి ప్రజల నుండి పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైన్లు, వీధి లైట్లు, మంచినీటి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజల పెద్ద ఎత్తున అర్జీలు ఇస్తున్నారు వాటిన్నిటి పరిశీలించి, అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారుల వివరాలు చిల్లిముంత వెంకటేశ్వరరావుకు రూ. 74,497, బొమ్మిడి సంతోష్ రూ. 32,900,.శ్రీరణందేవి నాగమణి రూ1,70,762, తమ్ము నందిని రూ. 17,000, తమ్ము గణపతి రూ. 24,360 చెక్కులను అందించారు. తమను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు పార్టీ నేతలకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు, డీసీ చైర్మన్ నెక్కంటి విజయ భాస్కరరావు ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య జనసేన మండల అధ్యక్షుడు రామాంజనేయులు కూనసాని చిన్న, శ్రీనివాసరావు, చేకూరి వెంకట్రావు, మాటూరి పెదబాబు యాదమ రెడ్డి కొండ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ విద్యార్థుల ర్యాలీ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్:** భారతీయులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సింగంశెట్టి ఆదినారాయణ మాట్లాడుతూ బ్రిటీష్ వారిని ఎదిరించి దేశం నుండి పారద్రోలిన భారతీయులను దొంగచాటుగా వచ్చి కాల్పులు జరపడం ఉగ్రవాదుల పిరికితనం అంటూ, పహాల్గామ్ లో జరిగిన ఘటనకు ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని, భారతీయుల శాంతిమార్గాన్ని చులకనగా చూడొద్దని, త్వరలోనే మీ అరాచకాలు అడ్డుకొనే రోజు, సమాధానం చెప్పే ఘడియ దగ్గరలోనే ఉంటుందన్నారు. ర్యాలీలో విద్యార్థులు జై భారత్ అంటూ నినదించగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సంతాపం

**మాల మహానాడు అధ్యక్షులు వీరాబత్తిని అమల దాసు**



**గన్నవరం, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి పై తీవ్ర విచారణ వ్యక్తం చేస్తున్నట్లు కృష్ణాజిల్లా ఉమ్మడి జిల్లాల మాల మహానాడు అధ్యక్షులు అమలదాసు పేర్కొన్నారు. ఈ విషయం పై ఆయన మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో 28 మంది అమాయక పౌరులు ఉగ్రవాదం చర్యలకు మరణించారని తెలిపారు. ఇటువంటి క్రూరమైన అమానవీయ చర్య మానవాళిపై మచ్చ, మన దేశ సమగ్రత ఐక్యతకు సవాల్ అని అన్నారు. దీనికి ప్రతిస్పందనగా బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ బాధితులకు మేము ఎప్పుడు అండగా ఉంటామని చెప్పారు. ఇలాంటి సంఘటనలు మరల ఎక్కడ చోటు చేసుకోకూడదు దానివలన ఎన్నో కుటుంబాలు అనాధలుగా మారుతున్నాయి అని విచారం వ్యక్తం చేశారు.

## జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన జి.గోపీని శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహణ



**పెదపారుపూడి ఏప్రిల్ 25 మేజర్ న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని వెంట్రప్రగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సందీప్ దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను నివారించవచ్చని, రోడ్లమీద చెత్త వేయవద్దని, దోమతెరలు వాడాలని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కె. పద్మలత, పిహెచ్ఎన్ టి ఆర్.రాజేశ్వరి దేవి, నగేష్, ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కెయూకు ఇండియా ఉన్నత విద్యా అవార్డ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయంకు ప్రతిష్టాత్మక ఇండియా ఉన్నత విద్యా అవార్డ్ సాధించింది. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పనితీరు ఆధారంగా కృష్ణా విశ్వవిద్యాలయం మూడో స్థానంలో నిలిచింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఆధ్వర్యములో శుక్రవారం న్యూఢిల్లీ లోని హోటల్ గ్రాండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు సభ్యులు జతీన్ పరాంజపే చేతుల మీదుగా కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు అవార్డ్ అందుకున్నారు. తొలుత శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత దేశం సాధిస్తున్న విజయాలు, పొందుతున్న ఫలితాలు పై కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు ప్రసంగించారు. దేశాన్ని విడచి విదేశాలకు వెళ్లిన పరిస్థితుల నుండి స్వదేశానికి తిరిగి వస్తున్న మేధావి వర్గం పూర్తి స్థాయిలో దేశాభివృద్ధి కోసం పనిచేయడం అవసరమన్నారు.

## వాహనదారులకు సీఐ నాయుడు హెల్మెట్ అవగాహన



**నందిగామ, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు వై జంక్షన్‌లో హెల్మెట్ గురించి శుక్రవారం సిఐ వైవిఆర్ నాయుడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనాలు నడిపే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. హెల్మెట్ గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అభిమన్యు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం రాత్రి రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నగరంలోని బృందావనం థియేటర్ వద్ద గల పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను మంత్రి ఎంతో ఓపిగ్గా ఆలకించి వాటిని సానుకూలంగా పరిష్కరించేందుకు అన్ని విధాల తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మచిలీపట్నం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు స్థానిక నాయకులు ఇలియాస్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు ఆత్మీయత పంచే అన్నా క్యాంటీన్

**నిర్వహణపరంగా లోటుపాట్లు లేకుండా నిరంతర పర్యవేక్షణ : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**







**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 25, మేజర్ న్యూస్ :** పేదలకు కడుపు నిండా భోజనం పెడుతూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్లలో నిర్వహణ పరంగా లోటుపాట్లు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ఉదయం విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని సింగ్‌నగర్ అన్నా క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పట్టిక, టోకెన్ కౌంటర్, ఆహార పదార్థాలను వడ్డిస్తున్న స్థలం, డైనింగ్ ఏరియాతో పాటు పరిశుభ్రమైన స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాట్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు చేసిన ఏర్పాట్లు, మరుగుదొడ్లు తదితరాలను కూడా పరిశీలించారు. క్యూలైన్లో నిల్చొని స్వయంగా రూ. 5 టోకెన్‌ను కొనుగోలు చేసి అల్పాహారాన్ని రుచి చూశారు. అల్పాహార నాణ్యత ఎలా ఉందో అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. ఆహారం తిన్నాక క్యాంటీన్‌లో కల్పించిన సౌకర్యాలు, ఆహార శుచి, రుచి ఎలా ఉందో లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలను తీసుకునే ప్రక్రియను పరిశీలించడంతో పాటు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి స్వయంగా అభిప్రాయం తెలియజేశారు. క్యాంటీన్‌లో ప్రతిరోజూ పారిశుద్ధ్యం, పరిశుభ్రత ఎలా ఉంది? అహారం నాణ్యత ఎలా ఉంది? సరైన సమయానికే క్యాంటీన్ తెరుస్తున్నారా? వంటి వివరాలు పొందుపరచాలని, దీనివల్ల మరింత మెరుగ్గా సేవలందించేందుకు వీలవుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో ఆహ్లాదకర, పరిశుభ్రమైన వాతావరణంలో పేదలు భోజనం చేసేందుకు ప్రభుత్వం ఆవకాశం కల్పించిందన్నారు. ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టడం ద్వారా ఎంతో సంతృప్తి సొంతమవుతుందని.. ప్రభుత్వ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో సేవలందించాలని సూచించారు. పటిష్ట పర్యవేక్షణతో అన్నా క్యాంటీన్ల ద్వారా పూర్తిస్థాయిలో సంతృప్తికరమైన సేవలు అందించేలా చూస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# దూరదృష్టి కలిగిన ఏకైక సీఎం నారా చంద్రబాబునాయుడు







## కార్పొరేషన్ ఖజానాపై జీతాల భారం తగ్గించిన చంద్రబాబు

## 3వ డివిజన్‌లో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం

## 8 రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** దూరదృష్టికి కలిగిన ఏకైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చెప్పడానికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ శ్రీరామచంద్రనగర్ పార్క్ ఏరియాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఆయన స్వయంగా అడిగి తెల్సుకున్నారు. అనంతరం డివిజన్‌లోని కోటి డేబ్భై ఐదు లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన 8 రోడ్ల పునర్నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి కలిగిన నాయకుడు అని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. విజయవాడ నగర పాలక సంస్థ ఆవిర్భవించినప్పటి నుంచి ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చే డబ్బులు కార్పొరేషన్ ఉద్యోగుల జీతాలు చెల్లించడానికి కూడా సరిపోయేవి కాదని అన్నారు. కార్పొరేషన్ ఉద్యోగులకు మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు. ఇక కాంట్రాక్టర్లకు అయితేఐదు నెలలకు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉండేవని చెప్పారు. 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడు ఎవరితోనూ సంప్రదించకుండా అసెంబ్లీలో విజయవాడను రాజధానిగా ప్రకటించారని చెప్పారు. కృష్ణలంక రిటైనింగ్ వాల్, బెంజ్‌సర్కిల్ ఫ్లైవోవర్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఉద్యోగులు జీతాలను కార్పొరేషన్ ఖజానా నుంచి కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించేలా ప్రత్యేకంగా 010 ఉత్తర్వులు మంజూరు చేసి కార్పొరేషన్‌పై ఆర్థిక భారాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తగ్గించారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హాయంలో కార్పొరేషన్‌కు రూ.450 కోట్ల అప్పు ఉందని, ఇప్పుడు ఆ అప్పు రూ.150 కోట్లుకు తగ్గిందన్నారు. పన్నుల నుంచి వచ్చిన డబ్బులతో నగర పరిధిలో అభివృద్ధి పనులు చేసుకుని మిగిలిన నిధులను అప్పు తీర్చుకోమని కార్పొరేషన్ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. ఆ విధంగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. ఆ మహోత్తరమైన పని వల్లనే ఇప్పుడు కార్పొరేషన్ ఖజానాలో డబ్బులు కనిపిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలోనే ఈ డివిజన్‌లో సుమారు రూ. 6 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. రూ.1కోటి 75 లక్షలతో ఇప్పుడు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన పనులకు అప్పటికప్పుడు ఫలితాలు కనిపించకపోవచ్చు కానీ దీర్ఘకాలికంగా అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. 2019వ సంవత్సరంలో ఎన్నికలకు ముందు నగరంలోని అన్ని రహదారులను సీసీ రోడ్లుగా నిర్మించడానికి రూ.1600 కోట్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కేటాయించారని, ఎన్నికలు రావడంతో ఆ పనులు నిలిచాయని చెప్పారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైస్సార్‌సీపీ ప్రభుత్వం ఆ రూ.1600 కోట్ల నిధులను ఏమీ చేశారో కూడా తెలియడం లేదన్నారు. సీఆర్‌డీఏ నుంచి మంజూరైన రూ.200 కోట్ల నిధులతో గుంటతిప్ప డ్రైయిన్ మరమ్మత్తుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పానని అన్నారు. ప్రజలందరూ కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి పనులను, చేస్తున్న సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆయన్ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోరారు. ఉడా మాజీ చైర్మన్ తూమాటి ప్రేమ్‌నాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఈ డివిజన్లో సుమారు రూ.6 కోట్ల వ్యయంతో రహదారులను పునర్నిర్మాణం చేశారన్నారు. గతంలో ఈ డివిజన్‌లో ఎన్నో సమస్యలతో అవస్థలు పడేవారమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కల్పించిన ఈ సౌకర్యాలు మరో 25 సంవత్సరాల పాటు ఉంటాయన్నారు. కార్పొరేషన్ ఉద్యోగుల జీతాలను కార్పొరేషన్ ఖజానా నుంచి ప్రభుత్వం తీసుకుందో అప్పటి నుంచి నగర పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారన్నారు. నగరంలో నైట్ శానిటేషన్ వల్ల నగరం ఎంతో అందంగా ముస్తాబు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, గద్దె రమేష్,, బండి కోమలి, పూర్ణచంద్రరావు, సీతారామయ్య, గొల్లపల్లి నారాయణరావు, కృష్ణ ప్రసాద్, రాజనాల సురేష్, దూళిపాళ్ళ రమేష్, జీ.ఏసు తదితరులు పాల్గొన్నారు.







## శాఖలన్నీ సమన్వయంతో పని చేయ్యాలి

**విజయవాడ నగరపాలక సంస్థ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శాఖలన్ని సమన్వయంతో పని చేస్తేనే విజయవాడ నగరం పరిశుభ్రంగా ఉంటుందని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా క్రాంబే రోడ్, బైపాస్ రోడ్, సితార రోడ్, అంబేద్కర్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, జక్కంపూడి ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ఉద్యానవనం శాఖల మధ్య సమన్వయం కచ్చితంగా ఉండాలని ఒకరితో ఒకరు సమస్యను చర్చించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిపించాలని, శానిటరీ సెక్రెటరీలు నిర్మాణ వ్యర్థాలు ఎక్కడైనా కనిపించినచో వెంటనే ప్లానింగ్ సెక్రెటరీ సమన్వ యంతో వ్యర్థాలను తొలగించాలని, అలా ప్రతి శాఖతో సమన్వయం పరచు కొని శానిటరీ సెక్రటరీలు ఎక్కడ వ్యర్థాలు ఉన్న రోడ్డుపైన నిలవకుండా చూసుకోవాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందితో సమన్వయంతో ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని అంతర్గత రోడ్లలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా పరిశుభ్రపరచాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999